## కామెడీ కథ

విశ్వచైతన్య కాలనీ రోడ్లన్నీ ఎండ ధాటికి గుక్క తిప్పుకోలేక నిర్మానుష్యమైపోయాయి. సమయం చూస్తే మధ్యాహ్నం ఒకటిన్నర. రోడ్డు మీద పిట్టలేదు.

సూర్యప్రతాపానికి తలలు ఒక పక్కకు వాల్చేసి, రోడ్డు వారగా చెట్లనీడలు చూసుకుంటూ నడుస్తున్నారు దంపతులైన సత్యానందం, సుబ్బమ్మ. వాళ్లకి ఈ కాలనీ కొత్త. ఈ కాలనీ వాళ్ల విచిత్ర మనస్తత్వాలు ఇంకా కొత్త.

''ఏంటి మీ చాదస్తం! పెంచక పెంచక ఓ వంద రూపాయలు అద్దె పెంచాడని పదేళ్ల నుంచీ వుంటున్న ఇల్లు ఖాళీ చేసేద్దామంటారా? ఈ కాలనీలో అంత తక్కువ అద్దెకి ఏ సన్నాసి ఇల్లిస్తాడో చూస్తాను కదా! మన యజమాని ఎంతో నయం అంటే వినరే! పాపం కరెంటు ఫ్యూజ్ పోయిన ప్రతీసారీ చక్కగా తనే వేసి పెట్టేవాడు. ఇంటి మీదకి కోతులెక్కిన ప్రతిసారీ మిమ్మల్ని అనమనకుండా తనే ఇల్లెక్కి పెంకులు సర్దేవాడు. ఎప్పుడైనా తినాలనిపించి ''బాబాయ్‌గారూ! ములగాకు కావాలి'' అని చెప్పిందే తడవు, పాపం అంత లావు మనిషీ ములగ చెట్టెక్కి మరీ కోసిచ్చేవాడు కదండీ. అలాంటి ఇంటి ఓనర్లు ఎక్కడోగాని వుండరండీ! చెబితే వినరు కదా! ఈ ఎండలో నడిచీ నడిచీ నా ప్రాణం పోయేలా వుంది'' సుబ్బమ్మ ఉక్రోషంగా అంది.

కోపంగా చూశాడు సత్యానందం.

''చాల్లేవోయ్! ఇంక అపుచెయ్ ఆపళంగా. ఏం, వందంటే అంత తేరగా వుందా నీకు! ప్రతీ నెలా మీ బాబేమైనా ఇస్తాడేమో కనుక్కో ఆ వందానూ. అక్కడే వుండిపోదాం. ఆ వందా సంపాయించేటప్పటికి తెలుస్తుంది డబ్బంటే ఏవిటో! పక్కింటి పుల్లమ్మ దగ్గరకెళ్లి సాంబారు పొడి అప్పు తేవడమనుకున్నావా, వంద రూపాయలు సంపాయించడమంటే. ఊరికే నస పెట్టక నడు ముందు'' పైపంచి కండువాతో గాలి విసురుకుంటూ రుసరుసలాడాడు.

ఉస్సూరుమంటూ వేడి నిట్టూర్పులు వదుల్తూ, భర్త పిసినారితనాన్ని తిట్టుకుంటూ నడుస్తున్న సుబ్బమ్మ ఉన్నట్టుండి ఆగిపోయి రోడ్డుకేసి మిర్రిమిర్రిగా చూడసాగింది.

సరిగ్గా కళ్ల ముందు రోడ్డు పైన మిలమిల్లాడుతున్న ఆ హారాన్ని చూసేసరికి అటుఇటు చూసి చటుక్కున వంగి చేతుల్లోకి తీసుకుంది సుబ్బమ్మ.

''ఏవండోయ్! ఇది చూశారా! బంగారు గొలుసు. పొద్దున్నే ఎవరి ముఖం చూశామోగానీ మన పంట పండిందండీ'' సంతోషంతో ధగధగలాడింది సుబ్బమ్మ ముఖం.

''హా..'' అంటూ ఒక్కసారిగా ఆశ్చర్యపోయి, సత్యానందం ఒక్క ఉదుటున భార్య దగ్గరికొచ్చి గభాలున ఆ హారాన్నందుకుని జనం కళ్లబడకుండా కండువా అడ్డం పెట్టి ఒళ్లంతా కళ్ళు చేసుకుని తనివితీరా పరీక్షించాడు. పట్టరాని ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోయాడు.

''హ... నిజంగానే మన పంట పండింది సుమా! ఈ నెక్లెసు చూస్తుంటే కళ్లు జిగేల్‌మనిపోతున్నాయనుకో. ఆ పడేసుకున్న దౌర్భాగ్యుడెవరో కానీ మన దరిద్రం వదిల్చాడే. అయినా నేను

# దొరికితేనే దొంగలు!

చెప్పలా... ఈ కాలనీ గొప్పతనం గురించి... అడుగుపెట్టామో లేదో బంగారమొచ్చి చేతిలో పడింది. ఇంకిక్కడ ఇల్లు అద్దెకి తీసుకుంటే ఇంకేమొచ్చి పడుతుందో! మన ఇల్లు బంగారంగానూ'' అంటూ ఆ హారాన్ని ఆప్యాయంగా తడిమిచూసుకున్నాడు.

అసలే ఇతగాడి నోరు పెద్దదవడం వల్లనూ, అదే సమయంలో సూర్యకాంతికి చేతిలోని ఆభరణం మెరవడం వల్లనూ... అంటే ఒకే క్షణంలో ఆడియో వీడియో సౌకర్యాలు రెండూ కలగడంతో జరిగిన సంగతంతా పక్కింటి యువజంట తాలూకు కళ్లూ, చెవులూ మొత్తం గ్రహించేశాయి. ఇటువంటి వ్యవహారాల్ని నడపడంలో వాళ్లు మాంచి దిట్టలై వుండడం వలన అప్పటికప్పుడు ఓ పథకం ఆ కుళ్లు మెదళ్లలో తయారైపోయింది.

అంతే! మరుక్షణమే ఇద్దరూ వడివడిగా పరుగెత్తుకుంటూ వచ్చి ఈ సత్యానందం, సుబ్బమ్మల దగ్గరకు చేరిపోయారు.

వస్తూనే ఆ భర్తగారు తన భార్యకేసి చూసి,

''రాణీ! ఆయన చేతిలో వున్న నెక్లెసు చూడు. అప్పుడేగా పోయిన మంగళవారం నాడు కనిపించకుండా పోయిన మన నెక్లెసులా వుంది కదూ!'' అన్నాడు ఎంతో నాటకీయంగానూ, మరింత ఉద్వేగంగానూ.

పాపం సత్యానందం, సుబ్బమ్మ ఒక్కసారిగా గతుక్కుమన్నారు. గాఢ్ఢిగా కౌగలించుకుందనుకున్న స్వర్ణలక్ష్మి ఉన్నట్టుండి ఇలా విదిల్చిపారేస్తుందని వాళ్లెలా అనుకోగలరు?

ఇంతలో రాణి గొంతు సవరించుకుంది. ఎక్కడలేని ఆనందాన్నీ సెకన్లమీద ముఖం మీదకు తెచ్చుకుని-

''మన నెక్లెసులా అంటారేమిటండీ... సాక్షాత్తూ మన నెక్లెస్సే! ఆ మావిడి పిందె డిజైన్ చూడండి. ఆ మోడల్ కోసం మనం ఎన్ని షాపులు తిరిగామో జ్ఞాపకముందా! ఆరుకాసుల నెక్లెసుని అరిచి మరీ అమ్మాడు కదండీ ఆ షాపతను. అదృష్టముంటే అడవిలో పడ్డా దొరుకుతాయంటారు. మనం అదృష్టవంతులం కాబట్టి ఈ పుణ్యదంపతుల ద్వారా మన సరుకు మనకొచ్చి చేరింది. నయం! రేడియో, టీవీల్లో ప్రకటనలిద్దామనుకున్నాం కూడాను. ఆ డబ్బు కూడా మిగిలింది'' అని ఆగి సత్యానందం కళ్లల్లోకి చూస్తూ,

''అన్నయ్యగారూ! మీకు కృతజ్ఞతలు ఏ విధంగా చెప్పుకోవాలనేది కూడా మాకు తెలీదంటే నమ్మండి. అందుకు మాత్రం మీరు మన్నించాలి. మా తృప్తి కోసం కనీసం టీ అయినా తీసుకుని వెళ్లాలి మీరు. ఇప్పుడు కుదరదు అంటే మట్టుకు కుదరదు. మరి ఆ గొలుసిలా ఇస్తారా?'' ఎంతో నేర్పుగా హావభావాల్ని పండిస్తూ తన చాతుర్యాన్నంతా ఒలకబోసింది రాణి.

సత్యానందం దంపతులకేమీ పాలుబోవడం లేదు. అప్పటికే దారినపోయే వాళ్లు నలుగురూ ఆగి, బాలచందర్ 'డబ్బుకొద్దీ ప్రేమ' సీరియల్ చూస్తున్నట్టు ఆతృతగా చూస్తున్నారు. చేతికందినది సమర్పించుకోవాలంటేనే సత్యానందానికి ఒళ్లంతా చల్లబడిపోయినట్టనిపిస్తోంది. అది తనకలవాటు లేదు కూడానూ! కానీ తప్పేట్టు లేదు. అవతలివాళ్లు అలాంటి పరిస్థితి కల్పించేశారు. నీరసం నిండిన కళ్లతో సుబ్బమ్మ బేలగా చూస్తోంది.

ఇంతలో- రాణీ వాళ్ల ఇంటికి సరిగ్గా ఎదురుగా వున్న ఇంటి తలుపులు భళ్లున తెరుచుకోవడమూ, గుమ్మటం లాగున్న ఆ ఇంటి ఓనరమ్మ కామాక్షమ్మ ఆపసోపాలు పడుతూ, తన గుడ్లగూబ కళ్లను మరింత పెద్దవి చేస్తూ వీళ్ల దగ్గరకొచ్చెయ్యడం క్షణాల్లో జరిగిపోయాయి.

ఆవిడ వస్తూనే సుబ్బమ్మ భుజమ్మీద చెయ్యేసి, మరో చేత్తో చీరకొంగు తీసి కళ్లు తుడుచుకుంటూ-

''ఏమ్మా! ఎక్కడ నా గొలుసు? రెండ్రోజుల

నుంచీ ఇంట్లోనూ, బయటా వెత కని క్షణమే లేదు. ఈ మాయ ారి బంగారం... ఇష్టపడి ఇలా చే ుం చుకుంటామా అలా మాయ ంపో తుంది. రెండ్రోజుల్నుండీ ుడ్చీ ఏడ్చీ కళ్లలా ఉబ్బిపోయా ాయా చూడు. సర్లేమ్మా! ఇలాగైనా ారి కింది. ఏది, ఆ గొలుసే ?'' అంటూ దీర్ఘాలు తీసి ఇం ాకేసి చూస్తూ-

''ఏవండోయ్! మన బం రం దొరికిందండీ! దొరకనంతో ఫూ మీలో మీరే గొణుక్కు చ్చా రుగా... ఎక్కడ దిగమారారు ?'' అని పోట్లగిత్తలాగా ఒక్క పె ాకేక వేసింది.

ఈ ఊహించని పరిణామ ానికి మొదటి యువజంట గొం ులో పచ్చికాకరకాయ అడ్డం ప ట్టి యింది. మెదడు పూర్తిస్థా ులో మొద్దుబారినట్లయి, ఎలా స్పం దిం చాలో అర్థంకాని పరిస్థి ులో పడ్డారు. ఇక సత్యానందం, ుబ్బ మ్మల పరిస్థితి మరీ అ యో మయం. ఏం జరుగుతుందో లీని గందరగోళం వ్యాపించి, రా కేసీ, కామాక్షికేసీ, రాణీ భర్తకేసీ ా ార్చి మార్చి బిత్తర చూపులు చ ుస్తు న్నారు. జన్మ జన్మలకూ త ునం తటి ఒక మహానిధిని కోల్పోత న్నం తటి బాధా, ఎఫెక్టూ వా ద్దరి ముఖాల్లోనూ ప్రతిఫలిస్తు ంది. కర్ణుడు తన శరీరంలో భాగాలై కవ చకుండలాలను ఒలిచి ఇ న్న ప్పుడు కూడా ఇంత బా పడి వుండడు.

''ఏవిఁటే కామూ, అంట న్నావూ? ఎవరీ జన మంతా? చేతిలో ఆ నెక్లేస ుటే... కొంపతీసి కొంటున్నావా?'' అంటూ జనాల్ని తోసు కుంటూ ముందుకొచ్చిన ఆ బక్కపలచని టీవీ ఏంటెన్నా లాంటి వ్యక్తిని చూ , అతడే కామాక్షికి స్వయానా మొగుడని అనుకో ుం కష్టమే. ఇదెలా కుదిరిందీ అంటే చాలా సినిమ ల్లో రమణారెడ్డికీ, సూర్యకాంతానికీ కుదరలేదు అలాగే. నమ్మక తప్పదు మరి.

ఇలాంటి చెవిటి మొగుణ్ణి ట్టబెట్టినందుకూ, దానివలన ఇవాళ దొరికిన బం రు గొలుసును చేజి క్కించుకునే అవకాశం లేక తున్నందుకూ ఆ క్షణాన తల్లిదండ్రుల మీద ుపరీతంగా కోపం



ము ుచుకొచ్చింది కామాక్షమ్మకు. ఏం చెయ్యగ లదు? ఆ మాయదారి చెవుడు వల్లే కదా, తన ఇంతాకటి డైలాగునందుకుని లౌక్యంగా నాటకమా డబోపోతున్నాడు తన మొగుడు.

'ఇప్పుడు కొనడమేమిటండీ నా బొంద! క్రింటవేడాది మీ బోనస్ సొమ్ము రాగానే నా సతా యింపు పడలేక బంగారం కొన్నారు కాదూ! వద్దన్నా వినకుండా ఆ కంసాలి కోటిలింగానికిచ్చేరు కదండీ. ఆ మహానుభావుడేమో అయిన ఐదుకా సులకీ ఏకంగా కాసు బంగారం గుటుక్కుమ నిపించి, ఈ దిక్కుమాలిన హారాన్ని మీ మొహా

ఏడిద కవీంద్ర

న్నేసి కొట్టేడు. వినపడుతోందా, మీ చెవుడు సంత కెళ్లా! అరవలేక ఛస్తున్నాను కదండీ మీతో'' అంటూ ముక్కు బర్రున చీది, తన ఉక్రోష న్నంతా వెళ్లగక్కి పైట కొంగుకు తుడిచింది.

ప్రేమ ఎక్కువై కాబోలు, ఆప్యాయంగా సుబ్బమ్మ బుగ్గల్లో పొడిచింది.

''ఏమ్మా! సమయానికి నువ్వు రాబట్టి సరిపో యింది కానీ... ఏ ముదనష్టపుధో చూసుంటే నా నక్లేసుని జాకెట్లో ఏసుకుని పోయేదే తల్లీ! పదికా లాలకీ నీ కళ్లు చల్లగుండా! ఇలాగియ్యమ్మా... యుగాలైనట్టుగా వుంది నా నక్లేసుని చూసి'' శాప నార్థాలూ, దీవెనలూ కలగలిపి బ్రహ్మాస్త్రాన్ని సంధించి సుబ్బమ్మను చక్రబంధంలో పడేసింది కామాక్షమ్మ, తన లౌక్యమంతా ఉపయోగించి.

రాణి మాటలకంటే మరింత బలంగా తగిలిన ట్యూన్నాయ్ కామాక్షమ్మ మాటలు. నోటి దగ్గరి చాక్లెట్‌ని అమాంతంగా వచ్చి తోసి పిల్లాడు లాగేసుకుంటే, క్రింది పెదవి విరిచి ఏడుపు లంకించుకునే చిన్నపిల్ల ముఖం లాగా తయారయ్యింది సుబ్బమ్మ ముఖం. ఏడుపొకటే తక్కువ. సత్యానందమయితే, లోపల్నుండి తన్నుకొస్తున్న ఏడుపుకి గొంతు దగ్గర ఆనకట్టేసి పైకి మాత్రం బలవంతపు నవ్వుతో వెర్రాడిలా పళ్లికిలిస్తున్నాడు.

చుట్టూ చూస్తున్న జనం అసహనంతో దిక్కులు చూడ్డం మొదలెట్టారు. ఇది భరించలేక కాబోలు, ఒక టోపీవాలా ముందుకొచ్చి తన టోపీ తీసి పట్టుకుని ఒక్క వెంట్రుకైనా లేని గుండును విసుగ్గా గోక్కుంటూ-

''ఏంటండీ ఈ సస్పెన్సూ! భరించలేక నరాలు తెగుతున్నయ్యిక్కడ. టీవీల్లోనా సస్పెన్సే. సినిమాల్లోనూ సస్పెన్సే... సరే. ఒరిజినల్ జీవితంలోనూ దిక్కుమాలిన సస్పెన్సయితే ఎలాగండీ బాబూ! దయచేసి ఆ నెక్లెసెవరిదో తెమల్చండి సార్. ఇంటికి పోవాలి. బోల్డు పనుంది'' అంటూ టోపీ తీసి నేలకేసి కొట్టాడు బోల్డు చిరాకుపడిపోతూ.

''ఆగండి సార్. ఇంతదాకా చూసి సరిగ్గా క్లైమాక్స్ టైంకి వెళ్లిపోతానంటారేంటి మీరు! ఇప్పటికి ఈ నెక్లెసు నాదంటే నాదంటూ రెండు జంటలు వచ్చాయ్. నగ దొరికిన జంట అయితే మట్టుకు రోడ్డుపక్క విగ్రహాల మాదిరిగా మాటామంతీ లేకుండా బిగిసిపోయి నిలబడ్డారు. ఇంకా ఎవరెవరు వస్తారో, అసలు దీని స్వంతదారులెవరో తెలీకుండా ఇంటికెళ్లి ఏం చేస్తారండీ? మీకు తిండెలా సయిస్తుందసలు'' ఇదో జాతీయ సమస్యలా వర్ణిస్తూ టోపీవాలాకేసి చూస్తూ గొణిగాడు రోడ్డుపక్కనున్న టీకొట్టు ఓనరు పుల్లయ్య.

ఈ సమస్య ఇలాగే మరో రెండు గంటలు సాగితే చూసీ చూసీ శోష వచ్చిన జనమూ, వాగీ వాగీ కళ్లు బైర్లు కమ్మిన నగ యజమానులూ తన దగ్గర నాలుగు టీలు తాగుతారు కదా అని అతగాడి ఆశ. పైగా ఈ పరిస్థితి చూస్తే బేరం గట్టిగా వుంటుందనే, అతడు మిగిలిన తవ్వెడు పాలలోనూ ఉన్న శేరు సోల నీళ్లూ కలిపేశాడు. అది అతడి అసలు బాధ మరి!

ఇదంతా దూరంగా వున్న చెట్టు కింద నిలబడి గమనిస్తున్న కానిస్టేబుల్ శఠగోపం ఒకసారి గుండెల నిండా గాలి పీల్చుకుని, సైకిలు చెట్టుకు జారవేసి జనంకేసి కదిలాడు. ఇటువంటి విషయాల్ని డీల్ చెయ్యడం, అతడికి ఆడిన న నె... కొట్టిన పిండి. లాఠీ ఊపుకొంటూ, జనాన్ని నెట్టుకుంటూ ప్రత్యక్షమైన కానిస్టేబుల్‌ని చూడగానే అప్పటిదాకా చేపల మార్కెట్‌లా వున్న అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఎవరో ప్రముఖుడి మరణవార్త విని సంతాపం పాటిస్తున్నట్టు నిశ్శబ్దం అయిపోయింది.

వస్తూనే శఠగోపం, సత్యానందం భుజం తట్టాడు.

''ఓహో అయితే ఆ నక్లీసు ఇక్కడుందన్నమాట! పొద్దున్నే ఎవరో గుండమ్మంట... మా స్టేషనుకాడకొచ్చి ఈ కాలనీలోనే ఎక్కడో తన నక్లీసు జారిపోయిందని ఫిర్యాదిచ్చింది. దాంతో టీ కూడా తాక్కుండా ఊరకుక్కలాగా పొద్దున్నుండీ ఈ సందులన్నీ తిరుగుతున్నాను. వెధవ బతుకైపోయింది బొత్తిగాను. చూడయ్యా! నీకు బహుమతి ఇప్పిస్తాలే. ఏదీ, ఆ నగ ఇలాగియ్యి'' అంటూ ఆపద్బాంధవుడిలా ఓ పోజిచ్చాడు.

ఎందుకైనా మంచిది... మళ్లీ ఓసారి కదిపి చూద్దామని రాణి భర్త కొంచెం ఓపిక తెచ్చుకుని గొంతు మెల్లగా సవరించాడు.

''అయ్యా శఠగోపంగారూ! మీరెక్కడో కొద్దిగా పొరబడ్డట్టున్నారండీ! బహుశా ఆ గుండమ్మగారి కాలనీ ఇదయ్యి వుండదు. ఈ నగ అచ్చం మా నగలాగే...'' మాట పూర్తవకుండానే కామాక్షమ్మ కాళికాదేవిలా కయ్యిమంది. వదిలేస్తే చేజారిపోయేలా వుందని ఆవిడకర్థమైపోయింది.

''యావండోయ్! అబద్ధాలాడ్డానికైనా కాస్తంత హద్దుండాలి. ఆడదాన్ని కదా అని ఎగరేసుకుపోదామనుకుంటున్నారా? నా దగ్గర చెల్లవ్ అలాంటియ్యి'' అంటూ హుంకరించింది.

''ష్, నోర్మూయ్యండమ్మా! ఏంటీ, నాకే శఠగోపం పెట్టేద్దామనుకుంటున్నారా? పీలవ్వదలాగ. ఊరికే కంఠాలు పెంచేస్తున్నారేంటీ పేపరుమిల్లు సౌండ్‌లాగా. ముందు పోలీస్ స్టేషన్‌కి నడండసలు. అక్కడ మాటాడుకుందాం'' శఠగోపం ఎగిరిపడ్డాడు.

అయితే ఇంతలో టీ కొట్టు ఓనరు మెదడులో టార్చిలైటు వెలిగినట్లయింది. అతడు వెంటనే ఒక్క కేక వేసి-

''ఆ పట్టేశా కానిస్టేబుగారూ. ముసుగొదిలి పోర్టి చూడండి! ఆ చిన్నమ్మగారేమో ఆరుకాసుల నక్లీసూ అంటున్నారు. ఈ పెద్దమ్మగారా... నాలుక్కాసుల నగా అంటున్నారు. అదుగో. టైముకి కంసాలి బ్రెమ్మంగారూ ఇక్కడే వున్నారు. ఆయన్ని పరీక్ష చెయ్యమనండి. బ్రెమ్మంగారూ రండి. ఇది కొంచెం చూసి చెప్పండి. దొంగెవరో, దొరెవరో నేను చెప్తాను'' అంటూ రెండు చేతులూ నిక్కరు జేబులో పెట్టుకుని జేమ్స్‌బాండ్‌లాగా తలెగరేశాడు.

అక్కడున్న జనమంతా 'అదే కరక్టు, అదే కరక్టు' అంటూ అని గట్టిగా సమర్థించడంతో బ్రహ్మంగారు ముందుకొచ్చి నగ చేతిలోకి తీసుకున్నాడు.

పోస్ట్‌మార్టం రిపోర్టు ఏమొస్తుందా అని అక్కడున్న జనమంతా మగాళ్లైతే తమ పిచ్చిగడ్డాల్నీ, ఆడాళ్లు తమ పిలక సవరాల్నీ ఉత్కంఠతో పీక్కోవడం మొదలెట్టారు.

క్షణాలు గడిచినయ్. దగ్గర సామాగ్రి అంతా సిద్ధంగా వుండడంతో పరీక్ష విజయవంతంగా పూర్తిచేసి బ్రహ్మంగారు నోరు తెరిచాడు.

''చూడండమ్మా! అయ్యా! ఫలితాలిప్పుడు నా చేతిలో వున్నాయి. అది చెప్పబోయే ముందు ఎప్పట్లాగే ఓ మంచి మాట. దురాశ దుఃఖమునకు చేటు, పేరాశ పెదవికి చేటు'' అని పాడుతా తీయగాలో బాలసుబ్రహ్మణ్యంలా ఓ కొసమెరుపు చెప్పి-

''ఏమండోయ్! ఇది అసలు బంగారమే కాదు. వందకి వంద కారెట్లూ గిల్టు నగ. తన్నుకు చచ్చేటంత సీనేమీ లేదు. పాతిక విలువ చేస్తే గొప్ప మాట'' అసలు రంగు తేల్చాడు.

జనమంతా 'హో' అంటూ ఒకేసారి నోళ్లు వెళ్లబెట్టారు. ఇక రాణీ దంపతులు, కామాక్షమ్మ పరిస్థితి దీనాతిదీనం. బిక్కచచ్చి, తేలు కుట్టిన దొంగల్లా బిర్రబిగిసి, పిచ్చిపట్టినట్టు 'హి హి హి...' అంటూ మొహాలు పైకెత్తలేక తలలు వంచుకుని గబగబా అడుగులేసుకుంటూ అక్కడి నుండి పారిపోయారు.

శఠగోపంగారు ఎప్పుడు జారిపోయిందీ ఎవరూ గమనించనైనా లేదు.

''ఏమిటి చూస్తున్నారు చోద్యం! ఇలాంటి దొంగ వెధవల మధ్యనా మీరు అద్దింటికి ప్రయత్నం చేస్తుంటా! చేసింది చాలు, నడవండి ముందు మన పాత ఇంటికి'' అంటూ కొయ్యబారి నిల్చున్న భర్త చేయి పట్టుకుని ముందుకు నడిచింది సుబ్బమ్మ.

*

